## క్లుప్తంగా

### రాజ్యాంగ విలువలను గౌరవించాలి



**డిచ్‌పల్లి:** ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ విలువలను గౌరవించాలని ఎస్‌జెడబ్ల్యూహెచ్ ఆర్‌సీ సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మెన్ హన్మాగౌడ్ అన్నారు. మండలంలోని ధర్మారం గ్రామంలో సోమవారం మానవ హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల, మత, వర్గ, వర్ణ, లింగ వివక్ష చూపడం నేరం అన్నారు. సంస్థ సభ్యులు మాలెపు నారాయణ, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వీణరాణి, మహిళా సామాజిక కార్యకర్త పుప్పాల గీత ధర్మారం ప్రజలు పాల్గొన్నారు.

### లింగనిర్ధారణ పరీక్షలు నేరం



**సిరికొండ:** పుట్టబోయేది ఆడబిడ్డా, మగబిడ్డా అని తెలుసుకోవడానికి లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని ఆరోగ్య విస్తీర్ణాధికారి వెంకటేష్ తెలిపారు. సిరికొండలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పీసీ, పీఎన్‌డీటీ యాక్ట్ 1994పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వెంకటేష్ మాట్లాడుతూ.. పుట్టబోయేది ఆడబిడ్డా, మగబిడ్డా అని అడిగిన వారికి, ప్రోత్సహించిన వారికి, పరీక్షల వివరాలు చెప్పిన వారికి ఐదు సంవత్సరాల వరకు జైలుశిక్షతో పాటు, లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు. సీహెచ్‌వో అనంత్‌రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రియదర్శిని, ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నేతల కాగడాల ర్యాలీ



**సిరికొండ:** మండలంలోని న్యావనంది గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కాగడాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. రాహుల్‌గాంధీ ఎంపీ సభ్యత్వంను రద్దును నిరసిస్తూ ఈ ప్రదర్శన చేపట్టారు. ర్యాలీలో ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రవి, నాయకులు ఎర్రన్న, బాల్‌రాజ్‌నాయక్, జనార్ధన్, నరేందర్, సంతోష్, దాసు, ప్రశాంత్, చందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### హెచ్చరిక సూచికల ఏర్పాటు



సాక్షి ఎఫెక్ట్..

**ఇందల్వాయి:** మండలంలో రోడ్డు కోతకు గురైన ప్రదేశంలో ఆర్‌అండ్‌బీ అధికారులు హెచ్చరిక సూచికలను సోమవారం ఏర్పాటు చేశారు. సాక్షి దినపత్రికలో సోమవారం కోతకు గురవుతున్న రోడ్డు శీర్షికన అటెన్షన్ ప్లీజ్ వార్తా కథనం ప్రచురితమైంది. దీంతో ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి, రోడ్డు కోతకు గురైన చోట ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక గుర్తులను ఏర్పాటు చేశారు. వీలయినంత త్వరగా రోడ్డుకు మరమ్మతులు చేపడతామని ఏఈ మనోహర్ తెలిపారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఇందల్వాయి:** మండలంలోని ప్రజలు చోరీలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేష్ ఒక ప్రకటనలో సూచించారు. మండలంలో గత కొద్ది రోజులుగా వరుస దొంగతనాలతో పాటు, వ్యవసాయ పొలాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురవుతున్నందున రైతులు పొలాల వద్ద గస్తీ నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో దొంగతనాలు అరికట్టేందుకు ప్రజాప్రతినిధులు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అవసరమైన చోట సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, అనుమానితుల సమాచారం పోలీసులకు అందించాలని తెలిపారు.

### దాడిచేసిన వారిని శిక్షించాలి

**నిజామాబాద్‌నాగారం:** క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థి గట్టడి విశాల్‌పై ఇటీవల జరిగిన దాడిలో పాల్గొన్న విద్యార్థులను, వారికి సహకరించిన వారిని శిక్షించాలని ఏబీవీపీ జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ నైతం మహేష్ అన్నారు. నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాల్‌కు ప్రాణహాని ఉందని జిల్లా పోలీస్ అధికారులు స్పందించి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కళాశాల యాజమాన్యం దాడి చేసిన విద్యార్థులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు, విద్యార్థులు సునీల్, అభినవ్, రోహిత్, పవన్, ఆదిత్య, సుకేశ్, వరుణ్, నిఖిల్, వినయ్ పాల్గొన్నారు.

# చెత్తను తొలగించండి సారూ!

- నగరంలోని ఖాళీ స్థలాల్లో పేరుకుపోతున్న చెత్తాచెదారం
- పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు



పాంగ్రా బ్యాంక్‌కాలనీలోని ఖాళీ స్థలంలో పేరుకుపోతున్న చెత్త

**నిజామాబాద్ సిటీ:** నగరంలోని పాంగ్రా బ్యాంక్‌కాలనీ, మహాలక్ష్మీనగర్ కాలనీల్లోగల ఖాళీస్థలాల్లో చెత్తాచెదారం పేరుకుపోతోంది. దీంతో పరిసరాలు అధ్వానంగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఖాళీస్థలాల చుట్టుపక్కల నివాసం ఉండేవారు గప్‌చిప్‌గా ఎవరులేని సమయంలో తమ ఇళ్లలోని చెత్తను ఆయా ఖాళీ ప్రదేశాల్లో వేసి, వెళ్తున్నారు. దీంతో కాలనీలో ఏ ఖాళీ స్థలాలను చూసిన డంపింగ్‌యార్డుల మారిపోయాయి.

**దోమలకు ఆవాసాలుగా ....**

బ్యాంక్ కాలనీలోని ఖాళీస్థలాల్లో పేరుకుపోతున్న చెత్తవల్ల దోమలు, విషపూరిత పురుగులు స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. సాయంకాలం అయిదంటే చాలు స్థానికులు తలుపులు, కిటికీలు మూసుకోవాల్సిందే. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి ఖాళీ స్థలాలలో చెత్త వేయకుండా స్థానికులకు అవగాహన కల్పించాలని, ఖాళీస్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చి, స్థలాలను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**అవగాహన కల్పించాలి..**



మహాలక్ష్మీనగర్ కాలనీలో ఖాళీస్థలాలు అనేకంగా ఉన్నాయి.వాటిలో చెత్త వేయకుండా స్థానికులకు మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించాలి. దీంతో పాటు ఖాళీస్థలాల యజమానులు తమ ప్లాట్లను శుభ్రంగా ఉంచుకునేలా మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేస్తే పరిసరాలు బాగుపడుతాయి.

–శ్రీనివాస్, మహాలక్ష్మీనగర్

**చర్యలు తీసుకోవాలి...**



కొంతమంది స్థలాలపై పెట్టుబడులు పెట్టి వాటికి మంచి ధర వచ్చినప్పుడే విక్రయించుకుంటున్నారు. దీంతో వారు ఆ స్థలార్లు చెత్త పేరుకుపోతున్న పట్టించుకోవటంలేదు. దీంతో దోమలు, పురుగులకు నివాసాలుగా మారాయి. మున్సిపల్ సిబ్బంది దీనిపై చర్యలు తీసుకోవాలి.

–సంతోష్, బ్యాంక్‌కాలనీ

# దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి



జెడ్పీ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు..



డిచ్‌పల్లి ఏడో బెటాలియన్‌లో..

**నిజామాబాద్‌నాగారం:** తెలంగాణ అమరవీరుడు దొడ్డి కొమురయ్యకు జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ఘన నివాళులు అర్పించారు. నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం దొడ్డి కొమురయ్య జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా కొమురయ్య చిత్రపటానికి జెడ్పీ చైర్మన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జెడ్పీ సీఈఓ గోవింద్‌నాయక్, ఉద్యోగులు పాల్గొన్నారు.

**సిరికొండ:** మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య జయంతి గా నిర్వహించారు. కొమురయ్య చిత్ర పటానికి ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**తెయూ(డిచ్‌పల్లి):** తెలంగాణ యూనివర్సిటీలో బీవీఎం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన



సిరికొండ మండల కేంద్రంలో..

చిత్రపటానికి బీవీఎం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. తెయూ ఇన్‌చార్జి రమణ, సూరజ్, రవి, దినేష్, నరేష్, చక్రి, శ్రీకాంత్ పాల్గొన్నారు. డిచ్‌పల్లి ఏడో బెటాలియన్‌లో దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. అసిస్టెంట్ కమాండెంట్ వెంకటేశ్వర్లు కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అసిస్టెంట్ కమాండెంట్ అంజనేయరెడ్డి, ఆర్‌ఐలు, ఆర్‌ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ యూనివర్సిటీలో..



నగరంలోని డీసీపీ కార్యాలయంలో..

# జిల్లా కోర్టులో చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి

**ఖలీల్‌వాడి:** నగరంలోని జిల్లా కోర్టు వద్ద చలివేంద్రంను సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన వెలమ సంఘం ప్రతినిధులను అభినందించారు. వెలమ సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్ కిషన్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, దాదన్నగారి మధుసూధన్‌రావు, వెలమ సంఘం ఉపాధ్యక్షురాలు గోదాదేవి, ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

**కంఠేశ్వర్ ఆలయం వద్ద..**

**ఖలీల్‌వాడి:** శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో కంఠేశ్వర్ ఆలయం వద్ద చలివేంద్రంను సోమవారం మూడో టౌన్ ఎస్సై శ్రావణ్‌కుమార్ ప్రారంభించారు. ఆలయ చైర్మన్ మహేష్, ఈవో రవీందర్, సత్యసాయి సంస్థ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కన్వీనర్ భాస్కర్, పీఆర్‌వో ఇంజనీర్ గంగాధర్, విఠల్‌రెడ్డి, లక్ష్మన్‌రేఖ పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఉన్నతస్థాయికి ఎదగాలి

**ఇందూరు(నిజామాబాద్ అర్బన్):** వైకల్యం అనేది శాపం కాదని, దివ్యాంగులు బాధపడకుండా ఉన్నతస్థాయికి ఎదగాలని జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. నగరంలోని స్నేహ సొసైటీలో సోమవారం ప్రపంచ ఆటిజండే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. చాలా మంది దివ్యాంగులు పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తున్నారని, వివిధ రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశాల్ మాట్లాడుతూ... ఆటిజం అనేది మానసికపరమైన వైకల్యమని, ఇది కమ్యూనికేషన్



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ విఠల్ రావు

లోపం వల్ల వస్తుందన్నారు. తల్లిదండ్రులు వైద్యుల సలహాలు తీసుకుని వీరిపట్ల ప్రత్యేక దృష్టి పెడితే వ్యాధి నయం అవుతుందని తెలిపారు. సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, రాజేశ్వరీ పాల్గొన్నారు.

### బాలల సంరక్షణకేంద్రానికి శిశువు అప్పగింత



**బాల్కొండ:** మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామానికి చెందిన బర్కుంట సాయన్న-స్వరూపల మూడో సంతనమైన 11రోజుల మగ శిశువును సోమవారం జిల్లా బాలల సంరక్షణకేంద్రం అధికారులకు అప్పగించారు. బాలుడిని పోషించే ఆర్థిక స్తోమత లేకపోవడంతోనే బాలల సంరక్షణ కేంద్రానికి అప్పగించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. తల్లిదండ్రులకు బాలల సంరక్షణ కేంద్ర అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ గోపిడి సుజాత సమక్షంలో శివువు తీసుకెళ్లారు. ఉప సర్పంచ్ గంగారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### కంటి వెలుగు శిబిరం ప్రారంభం



**సిరికొండ:** మండలంలోని గడ్కోల్ గ్రామంలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ రాచకొండ దేవాగౌడ్ ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగారాం, ఉపసర్పంచ్ రవిందర్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అనంత్ రావు, ప్రకాష్, వీడీసీ చైర్మన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం..

**సీతారాముల తలంబ్రాల బుకింగ్‌కు ఈనెల 10వరకు అవకాశం**

**ఖలీల్‌వాడి:** భక్తులకు సీతారాముల ముత్యాల తలంబ్రాలను బుకింగ్ చేసుకొనేందుకు ఈనెల 10వరకు అవకాశం కల్పిస్తున్నట్లు డిప్యూటీ సీటీఎం కేశరాజు భానుకిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి సీతారాముల కల్యాణోత్సవ తలంబ్రాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి పైగా తలంబ్రాల కోసం బుకింగ్ చేసుకున్నట్లు తెలిపారు. మొదటి విడతలో 50వేల మంది భక్తులకు తలంబ్రాలును ఈనెల 2న నుంచి హోమ్ డెలివరీ చేస్తామన్నారు. ఆసక్తి గల భక్తులు రూ.116 చెల్లించి మీ వివరాలను పొందుపరిచి బుక్ చేసుకొనే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

**దరఖాస్తుల ఆహ్వానం**

**నిజామాబాద్‌అర్బన్:** నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్ కంప్యూటర్ సైన్స్, కామర్స్, బీబీఏ సబ్జెక్టులలో బోధించుటకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55% మార్కులు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50శాతం మార్కులు ఉండాలన్నారు. నెట్, సెట్, పీహెచ్‌డీ బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 6న ఉదయం 10గంటలకు కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూ, డెమోలకు హాజరు కావాలన్నారు .

## ఆధ్యాత్మికం

**భీమన్న ఆలయ వార్షికోత్సవం**



**నిజామాబాద్ సిటీ:** నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం గ్రామంలో భీమన్న ఆలయం వార్షికోత్సవాలు సోమవారం నిర్వహించారు. వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు, ఉమ్మడి జిల్లాల ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ నగేష్, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, నాయక్‌పోడు సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



**డిచ్‌పల్లి:** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం డిచ్‌పల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అందజేశారు. జెడ్పీటీసీ దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింతశ్రీనివాస్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగులకు ఫిజియోథెరపీ



**ధర్పల్లి:** మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో సోమవారం తెలంగాణ సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో దివ్యాంగ చిన్నారులకు ఉచిత ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులకు వ్యాయామ పద్ధతులను తెలియజేశారు.

### ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**ధర్పల్లి:** మండలంలోని దమన్నపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం ఎఫ్‌టీఎస్ ద్వారా ర్యాపిడ్ ఫైలేరియా టెస్టులు నిర్వహించారు. విద్యార్థులకు దోమకాటుతో తలెత్తే వ్యాధులు, పలు జాగ్రత్తల గురించి వివరించారు. హెల్త్ సూపర్ వైజార్ రాజేందర్, ల్యాబ్ టెక్నీషియన్ భూమేశ్వర్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అటెన్షన్ ప్లీజ్..

### పొంచి ఉన్న ప్రమాదం..



నగరంలోని వినాయకనగర్ ప్రధాన రోడ్డు పక్కన వేసిన డ్రెయినేజీపై మ్యాన్‌హోల్ కూలిపోయింది. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

–నిజామాబాద్‌సిటీ

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: **ఇనాయత్ కరీం**, మున్సిపల్ ఏఈ

ఫోన్ నంబర్ : **7815957053**

# పదో తరగతి పరీక్షలు ప్రారంభం





డిచ్‌పల్లిలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది.. గన్నారం పరీక్ష కేంద్రం వద్ద..

**డిచ్‌పల్లి/సిరికొండ/ఇందల్వాయి:** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. డిచ్‌పల్లి మండలంలోని 8 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 1353మంది విద్యార్థులకు గానూ 1352 మంది మొదటిరోజు పరీక్షకు హాజరైనట్లు ఎంఈవో రాజగంగారాం తెలిపారు. పరీక్షా కేంద్రాలను జిల్లా స్క్వాడ్ అధికారులు సందర్శించి తనిఖీ చేశారు. సిరికొండ మండలంలోని నాలుగు ఎస్సెస్సీ పరీక్ష కేంద్రాల్లో తొలిరోజు పరీక్షకు మొత్తం 512 మంది విద్యార్థులకు గాను 510 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. పలు పరీక్ష కేంద్రాలను అధికారులు తనిఖీ చేశారు. ఇందల్వాయి మండలంలోని గన్నారం, సిర్నాపల్లి, ఎల్లారెడ్డిపల్లె గ్రామాల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో పూర్తిస్థాయిలో 356 మంది విద్యార్థులు మొదటి రోజు పరీక్షకు హాజరైనట్లు ఇన్‌చార్జి ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

### మున్నూర్‌కాపు సంఘాల బలోపేతానికే ఎన్నికలు



**నిజామాబాద్ సిటీ:** మున్నూర్‌కాపు సంఘాల బలోపేతానికే ఎన్నికలు నిర్వహిస్తున్నామని, నేడు ప్రగతి నగర్ మున్నూర్‌కాపు సంఘంలో జరుగబోయే జిల్లా సంఘం ఎన్నికల్లో ప్రతి గ్రామం నుంచి మున్నూర్‌కాపు సోదరులు పాల్గొనాలని రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పిలుపునిచ్చారు. నగరంలోని మహాలక్ష్మీనగర్ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు సంఘ సభ్యులు తప్పకుండా హాజరుకావాలని కోరారు. అనంతరం ఒలంపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యుడు, జెడ్పీటీసీ జగన్ మాట్లాడుతూ.. మున్నూర్‌కాపు సంఘాలను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా నేడు జిల్లా మున్నూర్‌కాపు ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. సంఘ సభ్యులు లక్ష్మీనర్సయ్య, కోర్వ దేవేందర్, మధుసూదన్, నేతికుంట భోజరెడ్డి, రాజు నిశిత, చిన్నారెడ్డి, గాండ్ల లింగం, బొబ్బిలి నర్సయ్య, బాల్‌కిషన్ పాల్గొన్నారు.

### సెక్రెటరీపై చర్యలు తీసుకోవాలి

**ఇందూరు(నిజామాబాద్ అర్బన్):** వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రెటరీ వెంకటేశంపై చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం మంత్రి ప్రశాంత్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుకు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేశారు. సెక్రెటరీ వ్యాపారులతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారన్నాచారు.

### నువ్వుల పంటపై క్షేత్ర దినోత్సవం



**జక్రాన్‌పల్లి:** మండలంలోని మనోహరాబాద్‌లో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నువ్వుల పంటలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. మనోహరాబాద్‌లోని రైతు పాట్కురి తిరుపతిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం, జీఎంకేపీఎం వారితో సన్నిహిత గుంపు ప్రదర్శన నిర్వహించారు. అందులో భాగంగా జేసీఎస్-1020 నువ్వుల రకం రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ సురేష్ మాట్లాడుతూ.. భారత వ్యవసాయ పరిశోధన మండలి, నూనెగింజ పంటల ఉత్పత్తిని పెంచడంలో భాగంగా ఆయిల్ సీడ్స్ కార్యక్రమంలో నువ్వుల పంటను ప్రోత్సహించారన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ తిరుపతిరెడ్డి, శాస్త్రవేత్త విజయ్‌కుమార్, నగేష్, సంతోష్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 58,900 | వెండి (కిలో) | 71,000 |
| 22 క్యారెట్స్ | 54,450 | - నిజామాబాద్ బిజినెస్ | |

### కూరగాయల ధరలు (రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 10 | 20 | క్యాప్సికం | 40 | 60 |
| బెండకాయ | 40 | 60 | గాజరుగడ్డ | 15 | 30 |
| జీరకాయ | 50 | 70 | పచ్చిమిర్చి | 35 | 50 |
| దొండకాయ | 20 | 40 | దోసకాయ | 10 | 20 |
| బీర్నీసుకాయ | 40 | 60 | ఆలుగడ్డ | 15 | 30 |
| కాకరకాయ | 40 | 60 | గోబిగడ్డ | 10 | 20 |
| వంకాయ | 20 | 40 | గోబిపువ్వు | 20 | 40 |
| పాలకూర | 20 | 40 | బీట్‌రూట్ | 15 | 30 |
| మెంతికూర | 35 | 50 | గోరు చిక్కుడు | 50 | 70 |
| కొత్తిమీర | 20 | 40 | చిక్కుడుకాయ | 45 | 60 |
| పుదీనా | 20 | 40 | | | |

- ఇందూరు

### మాంసం ధరలు (రూ.)

| | ధరలు (కిలోకు) | | |
|---|---|---|---|
| చికెన్ | | డ్రెస్డ్ | 220 |
| | | లైవ్ | 180 |
| స్కిన్‌లెస్ | 260 | మటన్ | 750 |

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

స్క్రీన్-1– దసరా –(తెలుగు), 10.20, 1.30, 4.10,7.30, 10.30
స్క్రీన్-2– డంజియన్స్ అండ్ డ్రాగన్స్ (ఇంగ్లిష్) 10.30, 7.30
భోలా (హిందీ-3డీ) – 1.35
దాస్ కా దమ్కీ –4.30, 10.40
స్క్రీన్-3– భోలా (హిందీ-3డీ) – 10.20, 7.45, 10.40

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

స్క్రీన్-1– భోలా (హిందీ-3డీ) – 12.30, 3.40, 7.30, 10.40
స్క్రీన్-2 – జాన్‌విక్ చాప్టర్-4 (ఇంగ్లిష్) – 12.20
దసరా – 3.50, 7.15, 10.30
స్క్రీన్-3– దాస్ కా దమ్కీ –12.00
జాన్‌విక్ చాప్టర్-4 (ఇంగ్లిష్) – 3.10, 6.40, 10.10
స్క్రీన్-4– డంజియన్స్ అండ్ డ్రాగన్స్ (ఇంగ్లిష్) 1.15, 10.20
పరారీ – 4.10 దాస్ కా దమ్కీ – 7.10

దేవి – దాస్ కా దమ్కీ
నటరాజ్ – భోలా (హిందీ-3డీ)
లలితామహల్ – దసరా
విజయ్ – బలగం